RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ సంపుటి : 3, సంచిక : 255 | బుధవారం సెప్టెంబర్ 10, 2025 | పేజీలు : 4 వెల : రూ.3-00



## చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ

2లో..

# ప్రజలంటే పట్టింపు లేదా?



- మెడికల్ షాపుల్లో కనీస నిబంధనలు పాటించట్లే!
- విస్తృత తనిఖీలు సంబంధిత శాఖ అధికారులు మరిచారా?
- గాలిలో దీపంలా నియమ నిబంధనలు..యథేచ్ఛగా ఉల్లంఘనలు!

**వేద న్యూస్, కరీంనగర్ ప్రతినిధి:**

ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా వ్యవహరించాల్సిన సంబంధిత శాఖ అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సాధారణ జనం ఏదైనా అనారోగ్యం పాలయితే వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సమీపంలోని ప్రభుత్వాస్పత్రుల్లోనో లేదా దగ్గర్లోని ప్రైవేటు ఆస్పత్రులను సంప్రదిస్తుంటారు. ఇక అక్కడ ట్రీట్‌మెంట్‌లో భాగంగా వైద్యులు మందులు(ట్యాబ్లెట్స్, సిరప్ తదితరాలు) రాస్తుంటారు. కాగా, జనం వాటి కోసం మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిందే. అయితే, కొన్ని మెడికల్ షాపుల్లో కనీస నిబంధనలను నిర్వాహకులు పాటించకపోవడం వల్ల జనం జేబులు గుల్లవడమే కాకుండా.. సరైన మందులు అందడం లేదనే ఆరోపణలున్నాయి. రూల్స్ విషయంలో మెడికల్ షాపుల నిర్వాహకులు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని జనం ఆరోపిస్తున్నారు. ఫలితంగా ప్రజలు ఇబ్బంది పడుతున్న సంగతిని అధికారులు గుర్తించాలని పలువురు కోరుతున్నారు.

**- క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలేవి?**

జిల్లా పరిధిలో పట్టణ, మండలకేంద్ర, ప్రధాన గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు మెడికల్ షాపుల విషయమై విస్తృత తనిఖీలు చేయకపోవడం వెనక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తూతూ మంత్రంగా ఎక్కడో ఓ చోట అలా ఇన్‌స్పెక్షన్ చేస్తున్నట్టు సందేహాలు వస్తున్నాయి. ఆమ్యామ్యాలకు ఆశపడి.. విధులు మరిచారా? అని సందేహించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రతీ మూడు నెలలకొకసారి మెడికల్ షాపుల్లో ఆఫీసర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ఈ ఇన్‌స్పెక్షన్స్ నిరంతరం కొనసాగాలని.. తద్వారా మాత్రమే నిర్వాహకులు రూల్స్ ఫాలో అవుతారని, ప్రజల ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వ్యవహరిస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో పలు చోట్ల నిర్వాహకులు కనీసంగా అర్హత లేని వారిని మెడికల్ షాపుల్లో పెట్టి.. మెడిసిన్స్ సేల్ చేస్తూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కొందరు ఆరోపిస్తున్నారు.

**- ఉదాసీన వైఖరి సరికాదు**

ఉత్తర తెలంగాణలో అతి పెద్ద వ్యాపార వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్న జమ్మికుంట పట్టణంలో మెడికల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. కొందరు మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదిలి.. బాహాటంగానే దర్జాగా కార్యకలాపాలు కొనసా.. గిస్తున్నారు. మెడికల్ షాపులో ఫార్మాసిస్టు లేకున్నా సేల్స్ చేస్తుండటం ఒక ఎత్తయితే, అసలు సర్టిఫికెట్‌పైన ఒకరి పేరు ఉంటే.. నడుపుతున్నది ఇంకొకరు అవుతుండటం గమనార్హం. సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా వారి తీరుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంలో ఆంతర్యమేంటో మరి.. నిబంధనలకు నీళ్లొదులుతున్న సదరు ఉల్లం'ఘనుల'పై చర్యలుండాలని, ఆకస్మిక తనిఖీలు చేస్తేనే అసలు బాగోతం బయటపడుతుందనే అభిప్రాయాన్ని పట్టణవాసులు వ్యక్తం చేస్తున్నారు. పట్టణ పరిధిలో సుమారు నూటపదికి పైగా మెడికల్ షాపులుండగా, వాటిలో కొందరు నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదుతున్నా పట్టించుకునే వారు లేరనే అంటున్నారు. ప్రజాప్రభుత్వంలో జనం కోసం అధికారులు పని చేయాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సైబర్ భద్రతపై విద్యార్థులకు అవగాహన



**వేద న్యూస్, ఖమ్మం :**

నగరంలోని గుట్టల బజార్ లో మాంట్ ఫోర్ట్ హైస్కూల్ విద్యార్థులకు సైబర్ భద్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , (సైబర్ సెక్యూరిటీ ) పోలీస్ అధికారి ఎం.విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , (సైబర్ సెక్యూరిటీ ) పోలీస్ అధికారి ఎం.విజయకుమార్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతతో పాటు సైబర్ నేరాలూ పెరుగుతున్నాయని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించడం, సోషల్ మీడియా , ఆన్‌లైన్ గేమింగ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని , పాస్‌వర్డ్ భద్రత మరియు తెలియని వ్యక్తులు పంపే నకిలీ ఈ మెయిల్స్, మెసేజ్‌లు లేదా లింక్‌లను నమ్మవద్దని , వ్యక్తిగత సమాచారం, ఫోన్ నంబర్లు తెలియని వ్యక్తులకు ఇవ్వద్దని అలాగే సైబర్ బెదిరింపులు మరియు తధితర అంశాల పై అవగాహనా కల్పించారు . పాఠశాల బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ సెషన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని , భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ



**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష జరిపారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు, కేసుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, స్థానిక కాలనీల పరిస్థితులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీల జాబితా తదితర అంశాలపై ఇన్‌స్పెక్టర్ షుకూర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సీపీ మాట్లాడుతూ సిబ్బంది ప్రజలతో మరింత సమన్వయంతో వ్యవహరించి, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సీపీతో పాటు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏఎస్పీ శుభమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన ఆఫ్సర్ పాషా



**వేద న్యూస్, హన్మకొండ:**

జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మంగళవారం 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఆఫ్సర్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్సర్ పాషా మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుల్లో, క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తున్నారని పాఠశాలకు మంచి పేరు తెస్తున్నరని అయన అభినందించారు. ఇది పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కృషివల్లే సాధ్యమైందని తెలిపారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నందుకు ఉపాధ్యాయలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ బషీర్, బొట్ల నితిన్ కుమార్, జి. రామ్ చందర్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సపోర్ట్ అస్..

- విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తాం
- ఈ నిధుల సమీకరణకు కార్పొరేషన్ కు అనుమతివ్వండి
- ఎఫ్ఆర్ బీఎం నుంచి మినహాయించండి
- కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకు ంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరిం చారు.ముఖ్యమంత్రి ఢిల్లీ నార్త్ బ్లాక్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని నిర్మలా సీతారామన్ ని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కోరారు. గత ప్రభుత్వంలో అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులపై నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.

## న్యాయం చేయండి

- అధికారులకు బాధితురాలి రిక్వెస్టు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**



తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు ఫ్లెక్సీ ని ప్రదర్శిస్తూ అధికారులను కోరుతున్నారు. బాధితురాలు ఎల్.మమత తెలిపిన వివరాల ప్రకారం.. భూక్య

మిగతా 4వ పేజీలో..

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- రాష్ట్రసర్కారుకు ప్రజలే గుణపాఠం చెబుతారు
- బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు శ్రీకాంత్



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు. మంగళవారం ఆయన

మిగతా 4వ పేజీలో..

# కార్మికులు బతకాలంటే మోడీ దిగాలి

**వేద న్యూస్, ఖమ్మం :**

మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఇలాగే మరి కొన్ని సంవత్సరాలు వుంటే ఈ దేశంలో కార్మికులు పరిస్థితి మరింత దిగజారి కనీస ప్రమాణాలు పడిపోవడం ఖాయం అని తెలంగాణ పబ్లిక్ ప్రయివేటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మంచికంటి పంక్షన్ హల్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ 4వ మహాసభ రాందాస్ జరిగింది.

తొలిత జెండా ఆవిష్కరణ ను శ్రీకాంత్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో లాభాలు వున్న ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ఫ్రెండ్ అదానీ, అంబానీ లకు ధారాదత్తం చేశారు అని ఆరోపించారు. కార్మికుల చెమటతో ధనవంతులు గా ఒకవైపు పెట్టుబడిదారులు బాగా పెరిగారు అని కానీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడానికి మోడీ చట్టం తేవడం లేదు అని ఆరోపించారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటలు 10 గంటలకు తీసుకురావడం దారుణం అని విమర్శించారు. దేశంలో ట్రాన్స్ పోర్ట్ రవాణా కార్మికులు ఒకరోజు సమ్మె చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ స్తంభిస్తోంది అని అటువంటి ట్రాన్స్ పోర్ట్ రంగం పై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపి చూపించి డ్రైవర్ లపై కఠినమైన చట్టాలు తెచ్చారు అని ఆరోపించారు. రాబోయే కాలంలో జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున సమీకరించి సమ్మెలకు పిలుపు ఇస్తాం అని హెచ్చరించారు. 10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు అలాగే టూవీలర్ ద్వారా




నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థల రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం ఈ మహాసభ జిల్లా ట్రాన్స్ పోర్ట్ సంఘం నూతన అధ్యక్షుడిగా వై విక్రమ్ ను, కార్యదర్శి గా జిల్లా ఉపేందర్ ను, కోశాధికారిగా ధరావత్ రాందాస్ ను ఎన్నుకున్నారు. 31 మంది సభ్యుల తో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి విష్ణు, నాయకులు పి మోహన్ రావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ జయంతే తెలంగాణ భాషా దినోత్సవం

**వేద న్యూస్, కేయూ క్యాంపస్ :**



"అన్యాయాన్ని ఎదిరించడమే నా గొడవ కు సంతృప్తి" అని నినదించిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు గారేనని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "కాళోజి గారి ఇంటిని మ్యూజియంగామార్చి నేటి యువతరానికి ఆయన చేసిన రచనలు, సాహిత్యం, కవిత్వం గురించి తెలియజేయాలన్నారు. తాను కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ పూర్వ విద్యార్థినే నని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షత వహించి మాట్లాడుతూ "కాళోజి గారి రచనలు 'నా గొడవ' వంటి రచనలు ప్రజల్లో స్ఫూర్తిని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎం. లింగయ్య, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు కూడా కాళోజి వ్యక్తిత్వం, సాహిత్య గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్ల రాజేందర్, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐపిఆర్ లో కేయూ ముందుండాలి

**వేద న్యూస్ కేయూ క్యాంపస్:**

పేటెంట్‌ల నమోదు విషయంలో కాకతీయ యూనివర్సిటీ ముందుండాలని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలోని సెనెట్ హాల్‌లో మినిస్ట్రీ అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి డిపార్టుమెంటు అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, తెలంగాణా రాష్ట్ర కౌన్సిల్ అఫ్ సైన్సు అండ్ నిర్వహించిన "ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఐ పి ఆర్ పై రెండవ అవగాహన సమ్మేళనం"లో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పేటెంట్‌లు, మేధోసంపత్తి హక్కుల నమోదు విషయంలో కాకతీయ యూనివర్సిటీ దేశంలో అగ్రగామిగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఐ పి ఆర్ సెల్ నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ పరిశోధకులు తమ సిద్ధాంత గ్రంథాలను పేటెంట్ దిశగా తీసుకెళ్లాలి. వాటిలో ఆర్థిక విలువ ఉండాలి. కొత్త ఫలితాలు, ఆవిష్కరణలు మేధోసంపత్తి గా నమోదు చేయగలగాలి, పబ్లిష్ చేసిన మెటీరియల్ మాత్రమే కాకుండా, అనేక అంశాలు ఐ పి ఆర్ కింద నమోదు చేయవచ్చు. సృజనకు విద్యతో నేరుగా సంబంధం అవసరం లేదు అని చెప్పారు. జాతీయ స్థాయి పరిశోధనా సంస్థలకే కాకుండా, సంప్రదాయ విశ్వవిద్యాలయాలు కూడా ఈ దిశగా ముందుకు సాగాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ కూడా అదే మార్గంలో అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ నెల నుండి కే హబ్ ద్వారా మరిన్ని పేటెంట్లు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రూ. 50 కోట్లు విలువైన రుసా ప్రాజెక్ట ద్వారా పరిశోధన, అంకుర సంస్థలు, ఆవిష్కరణల దిశగా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పేటెంట్ నమోదు ప్రక్రియలో విశ్వవిద్యాలయం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ రుసా ప్రాజెక్ట్ కింద కనీసం 10 పేటెంట్లు నమోదు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. హైదరాబాద్ ఐ.ఐ.సి.టి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సంజిబ్ కే.ఆర్. పాల్ మాట్లాడుతూ ఆవిష్కరణ ల ప్రయాణం వివరించారు, మేధోసంపత్తి విలువ ఇప్పుడు ప్రపంచాన్ని నడిపిస్తున్నది అన్నారు, హైదరాబాద్ ఐ.ఐ.సి.టి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గుర్రపు రాజు మాట్లాడుతూ పేటెంట్ దరఖాస్తు ప్రక్రియ, పేటెంట్ నమోదు లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.

# కేయూ విసి అమెరికా పర్యటన

**వేద న్యూస్ కేయూ క్యాంపస్:**



కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఈనెల 12 నుంచి 20వ తేదీల మధ్య అమెరికా సంయుక్త రాష్ట్రా లకు అధికార పర్యటన చేస్తారని, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా, కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం గోల్డెన్ జూబ్లీ సంబరాల సందర్భంగా సెప్టెంబర్ 12 నుంచి 20 వరకు న్యూజెర్సీ, అట్లాంటాలో నిర్వహించే యునైటెడ్ స్టేట్స్ ఫార్మసీ విభాగం చాప్టర్ సమ్మేళనంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర్జాతీయ సహకారం బలోపేతమయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా టెక్సాస్‌లోని ఎ.అండ్.ఎం యూనివర్సిటీకి చెందిన "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మకాలజీ అండ్ న్యూరోథెరప్యూటిక్స్" తో ఒక అవగాహనా ఒప్పందం కొరకు కృషి చేస్తారని వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా విద్య, పరిశోధన రంగాల్లో అంతర్జాతీయ సహకారానికి దోహదపడే అవకాశముందని, అలాగే రెండు విశ్వవిద్యాలయాల మధ్య పరిశోధన ఆసక్తి, పరిశోధకుల మార్పిడి మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు విసి కి అభినందనలు తెలిపారు.

# ముగిసిన మండల స్థాయి చదరంగం పోటీలు

**వేద న్యూస్, ధర్మసాగర్:**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చదరంగం పోటీలలో ధర్మసాగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల నుండి జూనియర్ విభాగంలో 16 విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ విభాగంలో 64 విద్యార్థిని విద్యార్థులు మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను మండల విద్యాధికారి రామ్ దాన్ ప్రారంభిస్తూ, చదరంగం మనమేదో సామర్థ్యాన్ని ఆలోచన విధానాన్ని పెంపొందించే క్రీడా, దీనివల్ల ఆలోచన ,సృజనాత్మకత పెరుగుతాయని అన్నారు .ఈ పోటీలకు చీఫ్ ఆర్బిటర్గా రజనీకాంత్, ఆర్బిటర్ మరియు కోఆర్డినేటర్ గా అయితా శ్రీనివాస్ వ్యవహరించగా , వ్యాయామ ఉపాధ్యాయులు మైసయ్య, శైలేందర్ సింగ్, రమేష్, సురేష్ ,శ్రీనాథ్, ప్రసన్న అమృతాలు సమన్వయకర్తలుగా వ్యవహరించారు .ఈ పోటీలకు పొన్నాల రామయ్య, మామిడాల వెంకట్రాజములు ప్యాట్రన్స్ గా వ్యవహరించారు .పాట్రన్స్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం

**వేద న్యూస్ కేయూ క్యాంపస్:**

కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీలు కాదని తెల్లం వెంకట్రావు మరియు సోయం బాపూరావు చేస్తున్నటువంటి ఆరోపణల పైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కాకతీయ యూనివర్సిటీ గిరిజన నాయకుడు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో లంబాడి విద్యార్థులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో తమ ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ఆదివాసీ నాయకులు ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నాడు. తెలంగాణలో లంబాడీలను రాజ్యాంగబద్ధంగానే ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని కొందరు కావాలని రాజకీయ పబ్బం గడపడానికే సోదరులైన ఆదివాసులకు గిరిజనులకు మధ్య చిచ్చు పెడుతున్నారని ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానివేసి సరైన అవగాహనతో మాట్లాడాలని లేనిపక్షంలో తెల్ల వెంకటరావు, సోయం బాపూరావు మీద దాడి తప్పదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు నాయకులు సూర్య నాయక్, యాదగిరి నాయక్, బానోత్ బాలాజీ నాయక్,బానోత్ ప్రసాద్,మాలోత్ రాంబాబు,భూక్య సంతోష్, ప్రవీణ్, సందీప్,సునీల్, చరణ్, ఆలోజీ,నవ్య ధరవత్, జానకి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వేద న్యూస్,ఇల్లంతకుంట:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు పలు పాఠశాలల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ జి. నగేశ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పాఠశాలల పనితీరుతో పాటు మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సంభాషించి అనుసరిస్తున్న విధి విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసుకున్న మౌలిక వసతులు కల్పనతో పాటుగా పాఠశాలలోని పదో తరగతి విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి సంభాషిస్తూ భావి భారత నిర్మాణంలో విద్యార్థులే కీలకమని వారి ఉజ్వల భవిష్యత్తుకు రెట్టింపు ఉత్సాహం తో కృషి చేయాలని సూచించారు. రాబోయే కాలంలో పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడానికి మరింత కష్టపడుతూ ఉపాధ్యాయులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. ప్రేమల, సీనియర్ ఉపాధ్యాయులు వి. మహేష్ చంద్ర, రమణారెడ్డి, మధుసూదన్ రావు, లత, సునీత, సరిత, ఫయాజ్ మహమ్మద్, సుజాత దేవి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకరణ

వేద న్యూస్, బోయినిపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మధ్య మానేరు ప్రాజెక్టు ముంపు గ్రామాలు కొదురుపాక,నీలోజిపల్లి, వరదవెల్లి, గ్రామాల నిర్వాసితుల నుంచి ఇందిరమ్మ, ఇండ్ల పట్టాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోయినిపల్లి మండలం కొదురుపాక,నీలోజిపల్లి, వరదవెల్లి, గ్రామాల నిర్వాసితులు ఎవరైతే ఆర్ %డ% ఆర్ పట్టా ధ్రువీకరణ పత్రం పొంది ఉన్నారో వారు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో తేదీ 10 సెప్టెంబర్ 2025 అలాగే 11 సెప్టెంబర్ 2025 రెండు రోజులలో గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

# పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,తో కలిసి పాల్గొన్నారు.కాళోజీ, జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, మాట్లాడుతూ,షెడ్యూల్ కులంలో సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రతి రోజు ఒక్కో కేంద్ర%శీ% ద్వారా దాదాపు 12 లీటర్ల పాలు వస్తాయని , రోజుకు ఒక్కో గేదే పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు. గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

# చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ

**వేద న్యూస్, ఖమ్మం :**



జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు ఉచితంగా షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో, మరియు ఆయా ప్రాంతాలలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితంగా చిన్నారులకి షూస్ పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.

# పరీక్షా ఫలితాలు విడుదల

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

సెప్టెంబర్ 2వ తేదిన నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఇన్స్టెంట్ ఫలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి విడుదల చేసారు. డిగ్రీ విభాగాల్లో 83 శాతం ఉత్తీర్ణత సాదించినట్టు, పలితాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.in లో చూడవచ్చు అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ ఎం. తిరుమలదేవి తో పాటు దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ చిర్రా రాజు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకం

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**



విశ్వవిద్యాలయ పరిక్షల విభాగంలో మాలిగా పని చేసి గత ఏప్రిల్ లో మరణించిన బషీర్ కుమారుడు మహమ్మద్ షకీల్ కు, స్టోర్ కీపర్ గా కారుణ్య నియామకం ఉత్తర్వులను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అందించారు. ఆయన ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మహమ్మద్ షకీల్‌ను విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో పోస్టింగ్ చేస్తూ నియామకాన్ని అమలు చేశారు.

# విద్యార్థులకు టై,బెల్టు పంపిణీ

**వేద న్యూస్,కాజీపేట :**

కాజీపేట పట్టణం అయోధ్యపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కాజీపేట ఎంఈఓ మనోజ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు టై బెల్టు, పిఈటి డ్రెస్సులు పంపిణీ చేశారు. అలాగే ఇదే పాఠశాలలో పనిచేస్తున్న శారదాదేవి కూతురు అల్లుడు తిరునహరి సుష్మ శ్రీనివాస్ పేద విద్యార్థులకోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సుష్మ శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. దేవుడు వారికి, వారి కుటుంబానికి మరింత ఆర్థిక పరిపుష్టి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. అనునిత్యం విద్యార్థుల వెన్నంటి ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్నె చంద్రయ్య, ఉపాధ్యాయులు శారదాదేవి, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ వరప్రసాద్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక ప్రసిద్ధ ప్రజాకవి మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు. తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా జీవించారని, ప్రజాకవి, నా గొడవ నవలలతో సమకాలీన సామాజిక సమస్యలపై అక్షర యుద్ధం చేసారని అన్నారు. కాళోజీ నారాయణ భాషా సాహిత్యానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐలు రేవంత్ రెడ్డి, రమేష్,ధరణి ఆపరేటర్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ నాయక్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో మంగళవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భోగ్ బండర్, ప్రాణప్రతిష్ట సేవలాల్ మహారాజ్ ధర్మ గురువు ఆడే ప్రేమ్ మహారాజ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల గురువు, ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మాన్ని, ఆధ్యాత్మిక, ధార్మిక పరంపరాగతమైన విలువలను, విశిష్టతను హిందువులకు, బంజారాలకు తెలియజేసి వారిని ఉద్ధరింపజేశారని, సాక్షాత్ భగవంతుడే బంజారాలను ఉద్దరించడానికి సేవాలాల్ మహారాజ్ రూపంలో అవతరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా గోవింద్ నాయక్ మాజీ సర్పంచ్,అల్ ఇండియా బంజారా సేవ సంఘ్, ఏ ఐ బి యస్ యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,నునావత్ రాజు టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు, నునావత్ గోవింద్ నాయక్, భూక్యా ధర్మ నాయక్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు దేవ మల్లయ్య, ఎల్లెల జలపతి రెడ్డి, తోట శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పాలత నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, కోరుట్ల రాములు, పేటపర్తి లక్ష్మి అశోక్, తిరుపతి, విఠల్ నాయక్, గంగ్య నాయక్, గంగాచంద్, భూక్యా తిరుపతి, మల్లేష్ , భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీఓ

**వేద న్యూస్,గంగాధర:**




గంగాధర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన పనులను మంగళవారం ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీఓ గౌరీ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తయితే మీడియా ప్రతినిధులు సమావేశాలు, ప్రెస్ మీట్లు సులభంగా నిర్వహించుకోగలరని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో భవన నిర్మాణం జరుగుతోందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్న అధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పోరేటర్

**వేద న్యూస్, కాజీపేట :**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, 63వ డివిజన్ లోని కూరగాయల మార్కెట్, మటన్ షాప్ వీధిలో సిసి రోడ్డు పనులను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ,సయ్యద్ రజాలి ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దాదాపుగా డివిజన్లో ఉన్న అన్ని సమస్యలను అడగగానే అభివృద్ధి పనులకు మాకు అండగా తోడుగా ముందుకు నడిపిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నదునూరి కుమారస్వామి, క్రాంతి, భరత్ రాజ్, మొహమ్మద్ బిలాల్, నదునూరి తిరుపతి, సలీం, మహబూబ్ బాషా, ఇబ్రహీం, సలీం, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల అందజేత

**వేద న్యూస్, హనుమకొండ:**



హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య పట్టణ పరిధిలో ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో టీబీ చికిత్స పొందుతున్నవారికీ దాతల సహకారంతో పోషకాహార కిట్ల ను అందజేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ఏ.అప్పయ్య స్ఫూర్తిగా తీసుకొని ఇద్దరికీ చికిత్స కాలంలో ఆరు నెలల వరకు పోషకార కిట్ లను అందించడానికి ముందుకు వచ్చిన నర్సింగ్ ఆఫీసర్ మేరీ కరుణను ఆయన అభినందించారు. ఇప్పటివరకు ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యాలు , రెడ్ క్రాస్,మనూస్ స్వచ్ఛంద సంస్థలు పోషకాహారకిట్లు అందిస్తున్నాయని, అలాగే తనతో పాటు వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బంది కూడా ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. డాక్టర్ హిమబిందు (1)వంగర వైద్యాధికారి డాక్టర్ ముతిర్ రెహమాన్ ( 2 ), నేరేడుపల్లి పల్లె దవఖాన వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ (4 ) , హెల్త్ సూపర్వైజర్ పి విప్లవ కుమార్ ( 5) వెంకటేశ్వర్లు(1) పోషకాహార కిట్లను అందిస్తున్నారని తెలిపారు. లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించి చికిత్స నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు అలాగే వాజ్పేయి కాలనీలో డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు.కాలనీ లో పాత సామాను దుకానం లో నీరు నిలువ ఉన్న వస్తువు లను తొలగించాలని కోరారు. కొన్ని గృహాలను సందర్శించి వివరాలు ఇతర ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. శాయంపేట పట్టణ ఆరోగ్యకేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్ ను సందర్శించారు. ఇప్పటివరకు 27 మందిని పరీక్షించినట్లు అందులో ఐదుగురికి రక్తపరీక్షలు సేకరించినామని అలాగే ఒకరిని మరిన్ని పరీక్షల నిమిత్తం రెఫర్ చేసినట్లు గుర్తించడం జరిగింది. ఇందులో అడిషనల్ డి.ఎం. హెచ్. ఓ డాక్టర్ డి మదన్ మోహన్ రావు జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, వైద్యాధికారులు డాక్టర్ హైదర్ డాక్టర్ మౌనిక జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, సూపర్వైజర్ బాబు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఏఎన్ఎంలు ,ఆశాలు పాల్గొన్నారు.

# ఇష్టారీతిన బీటీ రోడ్డు పనులు

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో హుస్సేన్ పల్లి నుంచి మైలారం పెద్ద చెరువు కట్ట వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుని, పనులను తనకు ఇష్టం వచ్చిన విధంగా చేపట్టాలని కాంట్రాక్టర్ ను బెదిరిస్తున్నారని మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్ ఆరోపించారు. బీటీ రోడ్డు పనులకు గాను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలో 2023లో రూ. కోటి 60 లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరైనప్పటికీ పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గుత్తేదారును బెదిరించడం వల్లే ఆయన పనులు ఆపివేశాడని అంతేగాక బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సిన విధంగా కాకుండా తన స్వలాభం కోసం తన భూమి దగ్గరికి వచ్చే రోడ్డును చెరువులోకి వంకరగా పోయించాడని తెలిపారు. దాదాపు 200 మీటర్ల పొడవున చెరువు లోపల13 ఫీట్లు వెడల్పుతో రోడ్డు పోయించాడన్నారు. దళితులకు సంబంధించిన గోరీలను కూల్చి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడు వారు ఆరోపించారు.రైతులు యథావిధిగా వెళ్లే బాటలో నుంచి కూడా వారిని వెళ్లనివ్వడం లేదని అన్నారు. నక్ష ప్రకారమే పెద్ద చెరువు కట్ట పనులు చేపట్టాలని, పనులు ఇష్టారీతిగా చేపట్టడం వల్ల మైలారం గ్రామంలోని దళిత కాలనీ ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అరిజెల సునీత సాంబరెడ్డి, మాజీ సర్పంచ్ మస్కె సదయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్కె సుమన్, మస్కె భాస్కర్, ఒంటేరు శంకర్, గడిపె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనీ లో ఈరోజు జిల్లా వైద్యాధికారినీ డాక్టర్ రజిత ఆదేశాల మేరకు గాలిపల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 76 మంది చేకపు చేసుకున్నారు అందులో 5 ఫీవర్ కేసులకి ఆర్ డి టి మలేరియా టెస్ట్ లు నిర్వహించారు.మిగిలిన వారందరికీ బి పి, షుగర్ పరీక్షలు చేసి ఉచితముగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గాలిపల్లి పల్లె దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలందరు నిరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ డ్రై డే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గాలిపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్ ,ఏ ఎన్ ఎం కవిత, ఆశాలు భారతి, లక్ష్మి, సరిత, ప్రజలు, మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు

# ఇందిరమ్మ చీరలు

**వేద న్యూస్,మెట్ పల్లి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులు చిన్నలు పెద్దలు కలిసి ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి మహిళ లబ్ధిదారికి రెండు ఇందిరమ్మ చీరలు ఉచితంగా ఇవ్వనున్నట్లు మహిళా కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షురాలు అందే భవితరాణి తెలిపారు.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల చేనేత కార్మికుల చేత 65 లక్షల చీరల తయారీకి ఆర్డరు ఇచ్చింది అన్నారు. మొత్తం 318 కోట్ల ఖర్చుతో దాదాపు 9 కోట్ల మీటర్ల బట్ట తయారీకి అనుమతి ఇచ్చింది అన్నారు. ఇప్పటికే 36 లక్షల చీరలు సిద్ధం అయ్యాయని తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఉత్పత్తి పూర్తి చేయనున్నారని భవితారాణి వివరించారు. ప్రతి చీర విలువ సుమారు 800 రూపాయలు ఉంటుందని ఆమె తెలిపారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమంతో తెలంగాణ ఆడపడుచులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంత గౌరవం ఉందో దీనితో రుజువైందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం వల్ల బతుకమ్మ చీరల పంపిణీ తో పాటు సిరిసిల్ల చేనేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభిస్తుందని భవితరాణి అన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించిన

# వ్యక్తిపై పీడీ యాక్ట్

**వేద న్యూస్,వరంగల్ క్రైమ్:**




నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీపట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి, కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తుంటే పరకాల పోలీసులు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63 లక్షల 622 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడుపై గతంలోను నిందితుడిపై మట్టెవాడ పోలీస్ స్టేషన్ మూడు కేసులు, పరకాల పోలీస్ ఒక కేసు నమోదు కాబడ్డాయి. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

వేద న్యూస్

బుధవారం సెప్టెంబర్ 10, 2025

# షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలి

**వేద న్యూస్, మెట్ పల్లి:**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీ ఎస్ జే యూ) కార్యాలయంలో చెరుకు రైతుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు తుల రాజేందర్, తెలంగాణ జన సమితి రైతు సంఘ అధ్యక్షులు, కోరుట్ల ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, చెరుకు ఉత్పత్తిదారుల రైతు సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యంపేట లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలంటూ సెప్టెంబర్ 11 గురువారం రోజున రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశాన్ని సబ్బండ వర్గాల ప్రజలు, రైతులు, పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. 1978 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి మరి చెన్నారెడ్డి ప్రారంభించిన ముత్యంపేట్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ రోజు 12 వందల టన్నుల చెరుకు క్రషింగ్ చేసి లాభాలు గడించిందన్నారు.2002 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం చేసి 64 కోట్ల రుణాలు తీసుకుని ఫ్యాక్టరీ మూసివేసారని అన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సభా సంఘం వేసినప్పటికీ రైతులకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్వాధీనం చేసుకుని తెరిపిస్తామని హామీ ఇచ్చి చర్యలు చేపట్టలేదు అన్నారు. 2023 వ సంవత్సరంలో హైదరాబాద్ నందు తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి ఆర్థిక నిపుణులతో చర్చలు జరిపి ఇథనల్ ఆధారంగా ఫ్యాక్టరీ నడిపినట్లయితే నష్టలు పూరించవచ్చని సూచించారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో మంత్రుల కమిటీ నియమించినప్పటికీ చర్యలు చేపట్టకపోవడాన్ని తప్పుపట్టారు. దానివల్ల చెరుకు పండించిన రైతులు పూర్తిగా నష్టపోయారని, యువకులు ఉపాధి లేక విదేశాల బాట పడుతున్నారని ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తే అందరికీ ఉపాధి లభించే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వ ముఖ్య మంత్రి చర్యలు చేపట్టాలని చెరుకు రైతుల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం డైరెక్టర్ న్యావనంది లింభారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు జాజాల జగన్ రావు, అడ్వకేట్ బార్ అసోసియేషన్ కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,బిఆర్ఎస్ రైతు నాయకులు గురిజెల రాజారెడ్డి,జల రాజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

**వేద న్యూస్,వరంగల్:**



వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయ పాత్ర వారిచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచి గురించి అడిగి తెలుసుకుని, నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పఠన సామర్థ్యాన్ని పదిశీలించి, పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. మెరుగైన బోధన అందించుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కాళోజీ పోరాటం మన యాస ,భాష, సంస్కృతి కోసం

**వేద న్యూస్, వరంగల్ :**



కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం “తెలంగాణ మాండవిక భాషా దినోత్సవం” గా ప్రకటించారు.అన్ని వర్గాల ప్రజలు జయంతి వేడుకలను జరుపుకోవాలని ప్రకటించారు. దానిలో భాగంగానే ఏవీవి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ బుజేందర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవిత మొత్తం తెలంగాణ యాస, భాష మరియు సాంస్కృతిక కోసమే తను ఎప్పుడు ఆలోచించేవాడని ముఖ్యంగా తెలంగాణ కోసం తొలి ఉద్యమంలో మరియు మలి ఉద్యమంలో కూడా పాలుపంచుకున్నారు తన రచనలు “నా గొడవ” ద్వారా మన యాస, భాష కోసం నిజాం ప్రభుత్వాన్ని కూడా ఎదిరించి మన యాస భాష పట్ల ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు ఎన్నో చేశారని అన్నారు. అలాగే కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాళోజీ తెలంగాణ ప్రాంతానికి చెందినవాడు కాకున్నా కూడా తెలంగాణ కోసం తెలంగాణ యాస, భాష కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని తను ఎప్పుడు అంటుండేవాడని ‘చావు నీది, పుట్టుక నీది ,బ్రతుకంతా సమాజానిది” మన భాష, యాస, సంస్కృతిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దని తను చనిపోయిన తన పార్థీవదేవాన్ని కాకతీయ మెడికల్ కాలేజ్ కి అందించి పరిశోధనలకు ఉపయోగపడుతున్నాడని మీరు ఎప్పుడూ తెలంగాణ ప్రజల్లో తీరస్తాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ అనిత మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాయి హర్షిత్ ,దేవిశ్రీప్రసాద్ ,సాకేత్, క్రాంతి ,రాజ్ కుమార్ ,చందన ,సాత్విక, నవ్య, సుహానా, సల్మా, మిన్ను తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మాడల్ స్కూల్ ల్లో ఆన్ లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బోయినిపల్లి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ లైన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్, తెలిపారు.విద్యార్థి జీవితంలో 10,11,12,వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్, హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్, కోరారు.

# న్యాయం చేయండి

రవి అనే వ్యక్తి తనతో పాటు చాలా మంది అమ్మాయిలను ట్రాప్ చేసి ఆర్థికంగా, మానసికంగా అన్ని విధాలుగా వారి జీవితాలతో ఆట ఆడుకున్నారని ఆరోపించారు. తనకు 2021 ఆగస్టు 12న, మరు నాడు 13, 14, 15, 25 తేదీలలో అనేక సార్లు భూక్య రవి, రమేశ్‌లు ఫోన్ చేశారని, సమస్య పరిష్కరించుకుందామని సీపీఐ ఆఫీసుకు తనను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విజయ సారథి పిలిచారని తెలిపారు. గత నాలుగేండ్లుగా పెండింగ్‌లోనే సమస్య ఉందని, తన జీవితాన్ని స్పాయిల్ చేశారని వెల్లడించారు. భూక్య రవి ఈ ఏడాది మే 21న వేరే వారిని పెళ్లి చేసుకున్నాడని తెలిపారు. తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసి.. గత నాలుగేండ్లుగా ఇబ్బందులు పెడుతున్న భూక్య రవితో పాటు భూక్య రమేష్, విజయ సారథి, భూక్య రవి కుటుంబ సభులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు అధికారులను వేడుకున్నారు. గత నెల 23న మహబూబాబాద్ ఎస్పీకి ఈ విషయమై ఫిర్యాదు చేశానని, తనకు న్యాయం చేయాలని బాధితురాలు మమత కోరుతున్నారు.

# ఈవో రాజన్నకు సన్మానం

**వేద న్యూస్, ఇల్లందకుంట:**



ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గోపగోని రాజన్న జూనియర్ అసిస్టెంట్ గా19 సంవత్సరాలు విధులు నిర్వహించి నారు. తర్వాత కరీంనగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఈవోగా సిరిసిల్ల పోచమ్మ గుడిలో ఈవోగా ప్రమోషన్ వచ్చింది. ప్రమోషన్ వచ్చిన తర్వాత మొదటిసారి ఇల్లంతకుంట గుడికి వచ్చిన ఈవో రాజన్న ను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మంగళవారం.. ఇల్లంతకుంట దేవస్థానంలో పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహూకరించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందుల పిచికారీలో జాగ్రత్తలు తీసుకోవాలి

**వేద న్యూస్, శాయంపేట:**

పురుగు మందులు పిచికారిలో తప్పనిసరిగా పిపిఈ(వ్యక్తిగత రక్షణ కవచం) లను ధరించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సిఈఓ పెద్దపల్లి రామ్మూర్తి అన్నారు. మంగళవారం రోజున ప్రగతిసింగారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజ్వల్ రైతుత్పత్తిదారుల సంఘం సి ఈ ఓ పెద్దపల్లి రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ వివిధ పంటల పై అనేక రకమైనటువంటి పురుగుమందుల పిచికారిలో చేయడం వల్ల శరీర అవశేషాలలో విష ప్రభావాలు లోనై అనారోగ్యానికి తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి .వీరిని దృష్టిలో పెట్టుకొని బి సి ఐ ఎచ్ %డ% ఏం ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం వ్యవసాయ సాగులో వ్యవసాయ కూలీలకు పిచికారి చేయునప్పుడు ఈ పి.పి.ఈ.కిట్లను వినియోగించుకొని పంటలపై పిచికారి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎం.ఐ.ఎస్ అక్కల రమేష్, టెక్నికల్ ఎండి సాదిక్ పాషా ,పంచాయతీ కార్యదర్శి కిరణ్ ,పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి ,రజిత, గోపాల్ వివిధ గ్రామాల లీడ్ ఫార్మర్స్, వ్యవసాయ కూలీలు, సిబ్బంది గౌస్, సునీల్ ప్రశాంత్, తిరుపతి, భానుమతి, అనిప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెడల్స్ అందజేత



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీ.జీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డా.బి.రమేష్.. విద్యార్థులైన ఎండి రహమాన్ , ఎండి అరాఫత్, కె అనిత లకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. డ్రగ్స్ కు బానిస కావద్దని వారు తీసిన షార్ట్ ఫిలిమ్ కు విశేష స్పందన వచ్చిందన్నారు. సే నో టు డ్రగ్స్ ప్రోగ్రాంలలో భాగమైనందుకు విద్యార్థులను ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ సి. రాజకుమార్, సభ్యులు డా.రవి, ఎల్.రవీందర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్‌కి కొత్త పత్తి

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం కొత్త పత్తి వచ్చింది. ఇల్లంతకుంట గ్రామానికి చెందిన దంసాని స్వామి..2 బస్తాల కొత్త పత్తిని.. రాము ఎంటర్ ప్రైజెస్ అడ్తికి విక్రయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కొత్త పత్తి తీసుకవచ్చిన బస్తాలకు ముహూర్తం చేసి కొబ్బరి కాయలు కొట్టి రైతుకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అన్నదాతకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం స్వీట్ తినిపించారు. పత్తికి ధర క్వింటాల్‌కు ఒక్కంటికి రూ. 5,021 పలికింది. దీప్తి కాటన్ వారు ఖరీదు చేసినారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని నేరుగా మార్కెట్ యార్డుకు వచ్చి అమ్ముకొని మంచి ధరలు పొందగలరని తెలిపారు. గ్రామాల్లలో దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ యార్డుకు వచ్చి అధిక ధరకు అమ్ముకోగలరని చెప్పారు. కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం , ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా , మార్కెట్ కమిటి గౌరవ సబ్యులు దీక్షిత్, సూర్య, శ్రీపతి రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సునీల్, రాజేశ్వర్ రావు, తిరుపతి గార్లు, అడ్తి, హమాలి, దాడువైల సంఘం అద్యక్షులు రాజేశ్వర్ రావు , మార్కెట్ సిబ్బంది, అడ్తి దారులు, గుమాస్తాలు, హమలీలు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**వేద న్యూస్,మరిపెడ:**

అన్యాయాన్ని ఎదిరించటమే, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే కాళోజీ నారాయణరావు కి మనమిచ్చే నిజమైన నివాళి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. కాళోజీ జయంతి తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని మరిపెడ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు సుధా, మంజుశ్రీ, విద్యార్థులకు పద్య పఠనం, వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, నృత్యం, తెలంగాణ కవి పరిచయాలు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, స్వప్న, ప్రకాష్, శౌరి, ప్రసాదరావు, సారయ్య జహెదా, సురేష్, బాబురావు, అనిత, రాజ కుమారి, పద్మ, శంకర్, సుజాత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్కతుర్తి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ముఖం చాటిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక పీఎం దిష్టిబొమ్మను దహనం చేయడం మీ అక్కసుకు నిదర్శనమని పేర్కొన్నారు. పీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి మండలంలో మీరు చేసిన అభివృద్ధి ఏంటి? అని ప్రశ్నించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073